ప్రజాశక్తి
శుక్రవారం 26 ఏప్రిల్ 2024
8 పేజీలు
కర్నూలు నంద్యాల

ముగిసిన నామినేషన్ల పర్వం

- పార్లమెంట్‌కు 94, అసెంబ్లీకి 454 నామినేషన్లు
- అత్యధికంగా నంద్యాల, అత్యల్పంగా పత్తికొండలో దాఖలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఎన్నికల్లో తొలి అంకమైన నామినేషన్ల పర్వం ఉమ్మడి జిల్లాలో గురువారం ముగిసింది. ఉమ్మడి జిల్లాలో కలిపి రెండు పార్లమెంట్ స్థానాలకు 94 నామినేషన్లు, 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు 454 నామినేషన్లు వచ్చాయి. అత్యధికంగా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి, అత్యల్పంగా పత్తికొండ అసెంబ్లీకి నామినేషన్లు దాఖలయ్యాయి. అత్యధికంగా నంద్యాల అసెంబ్లీకి 62 నామినేషన్లు దాఖలు కాగా అత్యల్పంగా పత్తికొండ అసెంబ్లీకి 14 నామినేషన్లు దాఖలయ్యాయి. ఏడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరించగా మొత్తంగా కర్నూలు పార్లమెంట్ స్థానానికి 41, కర్నూలు అసెంబ్లీకి 56, పాణ్యం స్థానానికి 37 నామినేషన్లు దాఖలయ్యాయి. కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 18, ఆదోని అసెంబ్లీకి 23, ఆలూరు అసెంబ్లీకి 25, మంత్రాలయం అసెంబ్లీకి 17, ఎమ్మిగనూరు అసెంబ్లీకి 28 నామినేషన్లు దాఖలయ్యాయి. నంద్యాల పార్లమెంట్ స్థానానికి 53, ఆళ్లగడ్డ అసెంబ్లీ స్థానానికి 21, బనగానపల్లె అసెంబ్లీ స్థానానికి 42, డోన్ అసెంబ్లీ స్థానానికి 23, నందికొట్కూరు అసెంబ్లీ స్థానానికి 47, శ్రీశైలం అసెంబ్లీ స్థానానికి 41 నామినేషన్లు దాఖలయ్యాయి.

చివరి రోజు 145 నామినేషన్లు

నంద్యాల కలెక్టరేట్ : నామినేషన్ల చివరి రోజైన గురువారం 145 నామినేషన్లు వార్త 3లో

నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ కర్నూలు ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్

నామినేషన్ దాఖలు చేస్తున్న టిడిపి కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి టిజి.భరత్

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి జిలాని బాషా

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న టిడిపి మంత్రాయం ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మద్దిలేటి స్వామి

పోలీస్ అధికారులతో సమావేశమైన ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలన అధికారి హిమాన్సు శంకర్ త్రివేది , కర్నూలు రేంజ్ డిఐజి విజయరావు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా
- ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలన అధికారి హిమాన్సు శంకర్ త్రివేది, కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలన అధికారి హిమాన్సు శంకర్ త్రివేది, కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు అన్నారు. గురువారం ఆళ్లగడ్డ డిఎస్‌పి కార్యాలయంలో బనగానపల్లె, ఆళ్లగడ్డ నియోజకవర్గం పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నిబంధనల ఉల్లంఘనపై నమోదు చేసిన కేసుల వివరాలు, సమస్యాత్మక గ్రామాలు, ఆ గ్రామాలలో శాంతి భద్రతలకు సంబంధించి తీసుకున్న చర్యలు, ట్రబుల్ మాంగర్స్ వివరాలు, ఇప్పటి వరకు చేసిన బైండోవర్ కేసుల వివరాలపై వారు సమీక్ష సమావేశంలో చర్చించారు. సమీక్ష అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు వైపిపిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ వార్త 3లో

జెఇఇ మెయిన్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

చిన్నటేకూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల అకాడమీకి చెందిన విద్యార్థులు జెఇఇ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటారు. గురువారం విడుదలైన పరీక్ష ఫలితాల్లో గురుకుల విద్యాలయానికి చెందిన విద్యార్థులు 76 మంది పరీక్షకు హాజరు కాక 73 మంది విద్యార్థులు అడ్వాన్సుడు పరీక్షకు అర్హత సాధించారని కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి వెల్లడించారు. 5వేల కేటగిరి ర్యాంకులో 12 మంది విద్యార్థులు నిలువగా 10వేల కేటగిరీ వార్త 3లో

ఆదరించండి... సేవకుడినై పని చేస్తా

- సమస్యలను గాలికొదిలిన పాలకులు - ఎన్నికల్లో వారిని గాలికి వదిలేయండి
- సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఈ ఎన్నికల్లో తనను ఓటేసి ఆదరిస్తే నియోజకవర్గంలో సేవకుడినై పనిచేస్తానని సిపిఎం పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ అన్నారు. గురువారం ఆయన కర్నూలు నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీ ఎన్‌టిఆర్ బిల్డింగ్స్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. తనకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో దశాబ్దాలుగా అధికారాన్ని చేపట్టిన పాలకులు ప్రజలకు మాత్రం ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. కనీసం మంచినీటిని కూడా ప్రతిరోజూ అందించే పరిస్థితి లేదన్నారు. డ్రైనేజీలు మురికి కూపాలుగా మారాయి అన్నారు. మూడు నుండి ఆరు నెలలకు ఒకసారి కాలువలను శుభ్రం చేసే దుస్థితి కాలనీలో ఏర్పడిందన్నారు. అవసరాలకు సరిపడా మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయకపోవడమే ప్రధాన కారణమని వార్త 3లో

వీకర్ సెక్షన్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో 'నారాయణ' విజయదుందుభి

ఆల్ఇండియా ఓపెన్ ర్యాంకు 1224

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జెఇఇ మెయిన్స్ రెండవ విడత పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు సంబందించిన ఫలితాలను జాతీయ పరీక్షల మండలి (ఎన్‌టిఎ) విడుదల చేసింది. రెండవవిడత పరీక్ష ఫలితాలలో మరోసారి కర్నూలు నారాయణ విద్యార్థులు అత్యధికంగా 99.93 పర్సంటైల్ స్కోర్ ఆల్ఇండియా ఓపెన్ ర్యాంకు 1224 క్యాటగిరిలో 141 సాధించి టాపర్‌గా నిలిచి విజయదుందుభి మోగించారు. నారాయణ విద్యా సంస్థల కోర్ డీన్ పి. లింగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ కళాశాలలో జరిగిన అభినందనసభలో అత్యధిక స్కోర్ సాధించి టాపర్లుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కర్నూలు నారాయణ కళాశాల నుండి అత్యధిక స్కోర్ సాధించిన వారిలో షాహెన్ అలిఖాన్ 99.93 పర్సంటైల్ ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు 1224 క్యాటగిరి నందు 141 సాధించి టాపర్ గా నిలిచారు.ఆలిండియా ఓపెన్ ర్యాంకులో బి. వేదవ్యాస్ 99.92 పర్సంటైల్తో 1441 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, పి.సాకేత్‌సాయి మణికంఠ 99.71 , 4652 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు క్యాటగిరి నందు 628, ఎస్. సాకేత్ రామ్ 99.62 , 6231 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, ఆర్.సాయి అభినయ్ 99.49, 8219 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు క్యాటగిరి నందు 1772, ఎమ్.లాస్య 99.33 పర్సంటైల్తో 10731 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు క్యాటగిరి నందు 2445, జి.సర్వజిత్ 99.31, 10970 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, క్యాటగిరి నందు 252, ఎమ్.తనూజ్ సాఇ 99.16 పర్సంటైల్తో 13432 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు క్యాటగిరి నందు 3207, టి.ప్రణిత 99.10 పర్సంటైల్తో 14300 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు , క్యాటగిరి నందు 3451, టి. సాయి నిఖిల్‌రెడ్డి 98.88 పర్సంటైల్తో 17872 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు క్యాటగిరి నందు 2719, ఎస్ఎమ్. తౌఫిక్ తారీర్ 98.82 పర్సంటైల్ 18746 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, ఎమ్.సోహిత్ రెడ్డి 98.53 పర్సంటైల్ 23230 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, జి.త్రిష 98.50 పర్సంటైల్తో 23750 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, క్యాటగిరి నందు 138 ర్యాంకులు వచ్చాయి. ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకులో 5,000 లోపు ముగ్గురు, 10,000 లోపు ఐదుగురు, 20,000 లోపు11మంది, 30,000 లోపు 15మంది, 40,000 లోపు 20 మంది, 50,000 లోపు 26మంది , 60,000 లోపు 33 ర్యాంకులు వచ్చాయి. అంతే కాక దీనితోపాటు వివిధ క్యాటగిరి నందు జి. త్రిష 138 ర్యాంకు, షాహెదాన్ 141, జి. సర్వజిత్ 252, కె. పవన్ కుమార్ 456, పి. సాకేత్ సాయి మణికంఠ 628, కె. వైష్ణవి 925 ర్యాంకులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డిజిఎం టి. గోవర్ధన్ రెడ్డి, డీన్లు ఆంజనేయ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నరసింహారావు, ప్రిన్సిపల్ వేణు గోపాల్ రెడ్డి, విజయ మోహన్, పి.సుజాత , జయరామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సాంబ శివా రెడ్డి, సూర్య కుమారి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో డీన్‌లు ,అధ్యాపకులు

హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రపంచ మలేరియా దినోత్సవంపై ర్యాలీ

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలిలో గురువారం తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ ,హెల్త్ సూపర్వైజర్లు వెంకటరమణయ్య, నాగమ్మలు మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులును సిబ్బందికి వివరించారు. దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే, ఫ్రైడే కార్యక్రమాలను తప్పనిసరిగా వైద్య సిబ్బంది గ్రామాలలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియం మౌలాలి, ఫార్మాసిస్టు రమేష్, హెల్త్ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

ఆరుగురు వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-గూడూరు : మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన ఆరుగురు వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. విజయ్ కుమార్ , శేషం స్వర్ణకుమారి , స్వామి దేవి, ఎం సురేష్ , బి ప్రకాష్ , బి ప్రసాద్ రాజీనామా చేస్తూ జగనన్నకు మద్దతుగా స్వచ్ఛందంగా రాజీనామా చేశామని తెలిపారు. ఎంపిడిఒ జయశ్రీకి రాజీనామా లెటర్ ఇస్తూ ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.

చైర్మన్ కు సన్మానించిన మార్కెట్ కార్యదర్శి, సహాయ కార్యదర్శి

కోడ్‌తో మాకేంటి ?

అధికారపార్టీ చైర్మన్ కు సన్మానించిన మార్కెట్ కార్యదర్శి, సహాయ కార్యదర్శి.

నాలుగు రోజుల కిందట కార్యదర్శి విందు ఏర్పాటు

ఎన్నికల కోడ్ బేఖాతర్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఎక్కడ కూడా ఏ రాజకీయ పార్టీకి చెందిన అధికారకంగా కార్యక్రమాలు,చేయకూడదు. అలాంటిది కర్నూలు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి గోవిందు, సహాయ కార్యదర్శి రహిమాన్‌లు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డిని పాలకమండలి కాలపరిమితి అయినందున అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతే కాకుండా మార్కెట్ అధికారులు సిబ్బంది అధికార పార్టీ పాలకమండలి డైరెక్టర్లుకు స్వీట్లు పంచిపెట్టారు. అంతే కాకుండా నాలుగు రోజుల కిందట మార్కెట్ యార్డ్ సెస్సు వసూలు సాదించినందుకు చైర్మన్ ప్రభాకర్ రెడ్డికి, డైరెక్టర్లకు మార్కెట్ కార్యదర్శి గోవిందు అధికారకంగా మార్కెట్ యార్డ్ గెస్ట్ హౌస్ విందు ఏర్పాటు చేసి స్వామి భక్తి ప్రదర్శించారు. ఒక పక్క అధికారక కార్యక్రమాలు, అధికార పార్టీ నాయకుల దగ్గర ప్రభుత్వ అధికారులు ఎలాంటి విధులు పనులు చేయకూడదని పలుమార్లు ఎన్నికల అధికారులు తెలిపిన లెక్క చేయకుండా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. ఎన్నికల కోడ్ అమలులో ఉంటే మాకేంటి అనే ధీమాతో ఇదంతా చేశారా ? లేక చేస్తే మమ్మల్ని ఎవరు చూసేది అనుకున్నారా ? మొత్తానికి అధికార పార్టీ నాయకులకు సేవ చేసుకున్నారు. గత వారం రోజుల నుండి మార్కెట్ చైర్మన్ చుట్టూ తిరుగుతూ ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన మార్కెట్ కార్యదర్శి గోవిందు, సహాయ కార్యదర్శి రహిమాన్ పై ఎన్నికల అధికారులు ఎలాంటి తీసుకోకపోవడం మార్కెట్ లో రైతులు అధికారులు పలువురు కమిషన్ దారులు,వ్యాపారులు,చర్చిస్తున్నారు.

ప్రజల పక్షాన పోరాడేవారిని గెలిపించండి

నిరంతరం ప్రజా పోరాటంలో గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కాంగ్రెస్ సిపిఐ బలపరిచిన సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్‌ను గెలిపించాలని కల్లూరు ముజఫర్ నగర్ 32వ వార్డు చింతల మునినగర్ 35వ వార్డులలో సిపిఎం కార్యకర్తలు కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముజఫర్‌నగర్‌లో సుధాకరప్ప, దావీదు, చింతల ముని ప్రాంతంలో రామకృష్ణ వెంకటరాముడు నాయకత్వాన ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. గౌస్ దేశాయ్ విద్యార్థి ఉద్యమం నుంచి ప్రజాసేవకు అంకితం అయ్యాడని, ఉన్నత చదువులు చదివిన వ్యక్తులకు ఓట్లేసి గెలిపిస్తే మన బాగోగుల గురించి ఆలోచిస్తారన్నారు. అభివృద్ధికి పాటుపడతారని అలాంటి మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. కల్లూరు కాలనీలలో తీవ్రమైన నీటి ఎద్దడి ఉందని, నీటి ఎద్దడి నివారణ కోసం గతంలో మాజీ ఎమ్మెల్యే గఫూర్ కొంత కృషి చేశారని, తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రయత్నం చేయలేదని ప్రజలకు వివరించారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే తమ స్వలాభం కోసం భూమికాధ్యాలకు పాల్పడడం తమ వ్యక్తిగత ఆస్తిని పెంచుకోవడం తప్ప ప్రజల యొక్క బాగోగుల గురించి ఆలోచించిన పాపాన పోలేదని విమర్శించారు. రాష్ట్రప్రజల మాన,ప్రాణలను తాకట్టు పెడుతున్న జగన్మోహన్ రెడ్డిని , చంద్రబాబు నాయుడును నమ్మి ఓట్లు వేస్తే మనం మరోసారి మోసపోయినట్లేనని , ఆలోచించి సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి వేయించి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో విజయ్ చిన్న ఆనంద్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో సిపిఎం నాయకులు

ప్రజా ప్రణాళికకు సూచనలు ఇవ్వండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధిలో భాగంగా రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు సమర్పించే ప్రజాప్రణాళికకు ప్రజలందరూ సూచనలు ఇవ్వాలని కర్నూలు డెవలప్‌మెంట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు మోహన్ కుమార్ కోరారు. గురువారం కర్నూలులో ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా అన్ని రంగాల్లో వెనకంజలో ఉందన్నారు. కర్నూలు జిల్లాకు అభివృద్ధికి ఉన్నటువంటి వనరులను ఆధారంగా చేసుకుని అభివృద్ధి చేసేందుకు పాలక పక్షాలు కృషి చేయడంలో వైఫల్యం చెందాయన్నారు. అందులో భాగంగా తమ సంస్థ నేరుగా ప్రజల ద్వారానే సమగ్ర ప్రణాళికను రూపొందించేందుకు చర్యలు తీసుకుందన్నారు. ఈ ప్రణాళిక రూపొందించడంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఎవరైనా తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు నేరుగా తమ సంస్థకు సంబంధించిన వాట్సాప్ నంబర్ 9490406339కు సమాచారం అందచేయాలని కోరారు. రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ పోతుల శేఖర్ , రాయలసీమ విద్యార్థి సంఘం నాయకులు రవికుమార్ పాల్గొన్నారు

జెఇఇ మెయిన్స్‌లో శ్రీ చైతన్య విజయకేతనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జెఇఇ మెయిన్స్ ఫలితాలలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారని చైతన్య కళాశాళల ఎజిఎం మురళీకృష్ణ , డీన్ సరళ ,డీన్ బాలాజీ తెలిపారు. ఆలిండియా స్థాయిలో వివిధ కేటగిరీలలో తమ విద్యార్థులు. కె. హర్శవర్ధన్ 180వ ర్యాంకు, ఎస్. యోగీశ్వర్ 308వ ర్యాంకు, డి. నోయల్ తనయ్ 399వ ర్యాంకు, పి.ప్రనీత్ రెడ్డి 486వ ర్యాంకు వంటి ఎన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో తమ విద్యార్థులు 195 మంది జెఇఇ అడ్వాన్స్కి అర్హత సాధించారని, గత ఏడాదికి, ఈ ఏడాదికి ఫలితాలు మెరుగుపడినట్లు ఎజిఎం మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చైతన్య సరైన ఎంపిక అని నిరూపితమవుతున్నట్లు తెలిపారు. కళాశాలలో జరిగిన అభినందన సభలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించడంతో పాటు రాబోయే నీట్ , అడ్వాన్స్డ్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఐఐటి జెఇఇ మేన్స్‌లో ఆచార్య ప్రభంజనం

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

జాతీయస్థాయిలో నిర్వహించిన ఐఐటి జెఇఇ పరీక్ష ఫలితాల్లో కర్నూలు నగరంలోని ఆచార్య కళాశాల చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ ఎమ్ ఎల్1 అనంత్, ఎస్‌వి.ప్రసాద్, జిఎం.రవీంద్రనాథ్ శర్మాలు మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ ఐఐటి జెఇఇ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ పాటవాలను చాటారని పేర్కొన్నారు. సాత్విక్ రెడ్డి, మల్లెల నితిన్, ప్రణీత్, సంతోష్‌ను ఉత్తమ ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరిన్ని ఫలితాలను తమ కళాశాల విద్యార్థులు సాధిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను , అధ్యాపకులను వారు ప్రత్యేకంగా అభినందించారు.

మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులతో డైరెక్టర్స్, ప్రిన్సిపల్

టిడిపిలో గ్రూపు పోరు..

- ఈసారైనా టిడిపికి మెజార్టీ వచ్చేనా..?
- గత ఎన్నికల్లో మండలంపై పట్టు కోల్పోయిన టిడిపి

ప్రజాశక్తి - నందవరం

నందవరం మండలంలో గ్రూపు పోరుతో టిడిపి పట్టుకోల్పోతోంది. పార్టీ ఆవిర్భావం నుంచి నందవరం మండలం టిడిపికి కంచుకోటగా మారింది. 2019 ఎన్నికలకు ముందు వరకు మండలంలో ఏ ఎన్నికలు జరిగినా టిడిపికే మెజార్టీ వచ్చేది. 2019 ఎన్నికల్లో టిడిపి కంచుకోట కాస్త బద్దలైంది. కంచుకోటగా ఉన్న నందవరం మండలంపై టిడిపి పట్టుకోల్పోగా, వైసిపికి ఆధిక్యత వచ్చింది. ఆసారైనా టిడిపికి మెజార్టీ వస్తుందా అని నాయకులు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.

టిడిపి నందవరం కార్యాలయం

మేజర్ పంచాయతీల్లో గ్రూపు పోరు తారాస్థాయికి చేరింది. నందవరంలో మాధవరావు దేశాయ్, నాగరాజు గౌడ్, గురురాజ్ దేశాయ్, చిన్నరాముడు గ్రూపు, హాలహర్విలో గడ్డం నారాయణ రెడ్డి, రైస్‌మిల్ నారాయణ రెడ్డి గ్రూపు, నదీ కైరవాడిలో వీరారెడ్డి, వీరేష్ గ్రూపు, ఇబ్రహీంపురంలో శంకరమ్మ, నరసింహులు గ్రూపు, కనకవీడులో రఘుమూర్తి స్వామి, డబ్బా ఈరన్న గ్రూపు, గురజాల పంచాయతీలో శివారెడ్డి, మిట్టా సోమాపురం వీరేష్ సొంత గ్రూపు ఏర్పాటయింది. టి.సోమాలగూడూరులో కోట్ల గ్రూపు పార్థసారథి రెడ్డి పార్టీలో ఉన్న టిడిపికి ఓటు వేయాలని చెప్పే స్థితిలో లేదు. అలాగే మాచాపురం, నాగలదిన్నె, మిట్టాసోమాపురం, ముగతి, పొనకలదిన్నె, చిన్నకొత్తిలి గ్రామాల్లో నాయకులు ఒకరి బలాలపై మరో నాయకుడు దెబ్బకొట్టి వారి ప్రాబల్యం తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే గంగవరం, పెద్దకొత్తిలి, జొహరాపురం, కొట్టాల, కె.పేట, రాయచోటి, జగ్గాపురం, బాపురం గ్రామాల్లో టిడిపి ఉన్నా అంతగా ప్రభావం చూపలేకపోతున్నారు. అలాగే గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యే అభ్యర్థులకు చేరవేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. సూపర్ సిక్స్ పథకాల గురించి తప్ప గ్రామ సమస్యలను ఎక్కడా ప్రస్తావించలేకపోతున్నారు. అలాగే టిడిపి నాయకుల గ్రూపు రాజకీయాలు ఒకవైపు, మరోవైపు వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక నాయకులు, కార్యకర్తలకు విచ్చలవిడిగా డబ్బులను పంచడంతో తమ కార్యకర్తలకు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నామని టిడిపి నాయకులు కూడా బహిరంగంగానే మాట్లాడుతున్నారు. మండలంలోని నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల్లో తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని చర్చించుకుంటున్నారు. ఇలాగే కొనసాగితే మెజార్టీ పక్కన పెడితే, మండలంపై ఉన్న పట్టును మరోసారి కోల్పోయే పరిస్థితి ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రాజీనామా చేసిన పార్టీ అధికార ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి

ఎన్నికల ముందు టిడిపి షాక్

నందవరం మండలంలో ఎన్నికల ముందు టిడిపికి షాక్ తగిలింది. టిడిపి మండల అధికార ప్రతినిధి, సీనియర్ నాయకులు హాలహర్వి గడ్డం నారాయణరెడ్డి పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. ఆయన గత 11 ఏళ్లుగా పార్టీలో సేవలు అందించారు. గత ఆరు నెలలుగా బీవీకి దూరంగా ఉన్నా నెలరోజుల క్రితం బీవీ చెంతకు చేరడంతో అంతా సద్దుమణిగింది. ఈ సమయంలో బుధవారం ఆయన పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. మండలంలో ఒక్కసారిగా అలజడి రేగింది. ఆయనకు హాలహర్వి గ్రామంలో వ్యక్తిగతంగా దాదాపు 1500 వరకు ఓటు బ్యాంకు ఉంది. అలాంటి వ్యక్తి పార్టీకి రాజీనామా చేయడంతో ఆ ప్రభావం మండలంలోని గ్రామాలపై పడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

వైసిపిలో చేరుతున్న అమ్రేష్ స్వామి

వైసిపిలో చేరిన అమ్రేష్ స్వామి

ప్రజాశక్తి - కౌతాళం

కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపిపి అమ్రేష్ స్వామి వైసిపిలో చేరారు. గురువారం వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి సమక్షంలో అమ్రేష్ స్వామితో పాటు 10 కుటుంబాలు వైసిపిలో చేరాయి. వారికి పార్టీ కండువా కప్పి బాలనాగిరెడ్డి ఆహ్వానించారు. వైసిపి మండల అధ్యక్షులు దేశాయి ప్రహ్లాద చారి, సర్పంచి పాల్ దినకరన్, వడ్డే రాముడు, అబ్దుల్ సమద్ పాల్గొన్నారు.

వైసిపికి మద్దతుగా బహిరంగ సభ

- నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ మాదిగ

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపికి మద్దతుగా నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ మాదిగ కోరారు. గురువారం తాలూకా ఇన్‌ఛార్జీ దేవపుత్ర మాదిగ ఆధ్వర్యంలో మండలంలోని చిలుకలడోన గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మే 4న చిలుకలడోన గ్రామంలోని ఎస్సీ కాలనీలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యవస్థాపకులు పరిశపోగు శ్రీనివాసరావు వస్తున్నారని చెప్పారు. జిల్లా కోఆర్డినేటర్లు సుమాల చార్లెస్ మాదిగ, ప్రసన్నకుమార్ మాదిగ, చిలుకలడోన గ్రామ నాయకులు దేవవరం, మహానంది, అశోక్, రాజు, నాగన్న, యోహాన్, సాల్మన్, ప్రభాకర్, అశోక్, రంగప్ప, వినోద్, యాపిలన్న, నాగరాజు, ప్రవీణ్, ఆకాష్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి...

బాలికల ఉన్నత పాఠశాల, మున్సిపాలిటీ కార్యాలయం, స్ట్రాంగ్ రూములను వారు పరిశీలించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి, ఆళ్లగడ్డ ఎస్డిపిఓ షేక్ షర్ఫుద్దీన్, సిఐలు రమేష్ బాబు, హనుమంతు నాయక్, సిఐలు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

మొదటి పేజీ తరువాయి...

దాఖలయ్యాయి. నంద్యాల పార్లమెంట్‌కు 32 మంది, అసెంబ్లీ నియోజకవర్గాలకు 113 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. చివరి రోజు నంద్యాల పార్లమెంట్ స్థానానికి 28, నంద్యాల అసెంబ్లీ స్థానానికి 29, ఆళ్లగడ్డ అసెంబ్లీకి 12, శ్రీశైలం అసెంబ్లీకి 15, నందికొట్కూరు అసెంబ్లీకి 20, బనగానపల్లె అసెంబ్లీకి 17, డోన్ అసెంబ్లీకి 12 నామినేషన్లు దాఖలయ్యాయి.

జెఇఇ మెయిన్స్‌లో

గురుకుల విద్యార్థుల ప్రతిభ

మొదటి పేజీ తరువాయి...

బ్యాంకులో 26 మంది విద్యార్థులు నిలిచారన్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. సంతోష్, నరేంద్ర, అనిల్ నాయక్, అభిషేక్, ఆదరణ కుమార్, రాజశేఖర్ ,జై కిరణ్ ,చంద్రశేఖర్, రాజు గంగాధర్ నాయక్ వెంకటేష్ నాయక్ రఘులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఆదరించండి.. సేవకుడినై పని చేస్తా

మొదటి పేజీ తరువాయి...

విమర్శించారు. కాలనీలో హెవీలోడ్ కారణంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పలుమార్లు కాలిపోతుందన్నారు. ప్రజలు ఎన్నిసార్లు స్థానిక అధికారులకు విన్నవించినా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. జనాభా రెట్టింపు అవుతున్నా సిపిఎం ఎమ్మెల్యే గఫూర్ హయాంలో కట్టించిన తాగునీటి ట్యాంకులు మినహా ఏఒక్క నూతన ట్యాంకునూ నిర్మించలేదన్నారు. 36, 37, 41 వార్డుల పరిధిలో స్మశాన వాటిక సమస్య ప్రజలను తమ చావులోనూ వెంటాడుతూనే ఉందన్నారు. దీనిపై పాలకులకు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రజల ఆవేదన అరణ్య రోదనగా మారిందన్నారు. స్మశానమంతా బండరాయి ఉండడంతో మోకాలిలోతు కూడా గొయ్యితవ్వే పరిస్థితి లేకపోయిందని అన్నారు. తద్వారా మృతదేహాన్ని పూడ్చి పెట్టడానికి ప్రజలు నానా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. వీటన్నిటిపై సిపిఎం అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఒక్కసారి తమకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. నిత్యం ప్రజా సేవకుడనై నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని బిజెపి ఖూనీ చేస్తుందన్నారు. మత విద్వేషాలను ప్రజల్లో రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తోందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా హామీని అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. అలాంటి మోసకారి పార్టీకి రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన వంటి పార్టీలు మద్దతు ఇచ్చేందుకు వెంపర్లాడుతున్నాయని, ఇలాంటి అవకాశవాద రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సిపిఎం ఎల్లవేళలా ప్రజల పక్షాన ఉండి పోరాడుతోందని, ఆ పార్టీ అభ్యర్థిగా తనను ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. సిపిఎం నగర కార్యదర్శి టి రాముడు, జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ బాబు, ఎన్.అలివేలు, సి.గురుశేఖర్, జిల్లా నాయకులు గోవిందు, లక్ష్మన్న, నాగరాజు, పద్మ, రషీద, సత్యం, కృష్ణ, సాయి, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవి సెలవులు.. తస్మాత్ జాగ్రత్త..!

- తల్లిదండ్రులకు పిల్లలపై నిఘా అవసరం
- వాగులు, వంకలు, బావుల దగ్గరకు వెళ్లకుండా చూసుకోవాలి

ప్రజాశక్తి - చిప్పగిరి

పాఠశాల, కళాశాల చదువులు ముగిశాయి. ఇక సెలవుల్లో ఆడిందే ఆట పాడిందే పాట అని విద్యార్థులు చాలా సంబరపడి పోతుంటారు. అన్ని సమయాలు అనుకూలంగా ఉండవు. అది తెలుసుకొని పిల్లల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు పలు సూచనలు చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఒక గుంపుగా ఏర్పడి ఎక్కడ పడితే అక్కడ తిరుగుతూ తల్లిదండ్రులకు చెప్పకుండా వెళ్తుంటారు. తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పిల్లలకు ఏదైనా జరగరానిది జరిగితే వారి జీవితకాలం మనోవేదన చెందుతారని పలువురు సూచిస్తున్నారు. ముందు జాగ్రత్తగా పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారనే దానిపై పూర్తి నిఘా పెంచే బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. పాఠశాలలో చదువుకుంటున్న వరకు పిల్లలపై సర్వహక్కులు ఉపాధ్యాయులకు ఉంటాయి. విద్యార్థులు చాలా వరకు సెలవు దినాల్లో వాగులు, వంకలు, బావుల్లో ఎక్కువగా ఈత కొడుతూ ఎంత దూరం వెళుతున్నామని బెట్టింగులు కాస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరమని తల్లిదండ్రులు తెలుసుకోవాలి. అలాగే చెట్లు ఎక్కడం, తేనె ఉందని వెళ్లడం, అక్కడకు వెళ్లి తేనె ఈగలతో కుట్టించుకొని ప్రమాదంలో ఇరుక్కున్న సందర్భాలు చాలా ఉన్నాయి. ప్రమాదకరమని తెలిసినా ఒకరికొకరు గుంపులుగా ఉంటారు. 'ఏం కాదులే' అన్న భావనతో వెళ్తుంటారు. పెద్దలు లేకుండా విహారయాత్రలకు వెళ్లడం కూడా మంచిది కాదు. ముందు జాగ్రత్తలతో సెలవులు అయిపోయేంత వరకు తగు సూచనలు ఇచ్చి, వారిపై గట్టి నిఘా ఉంచి చూసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

ప్రజా సేవ చేయడానికే వచ్చా : ఆర్థర్

- అట్టహాసంగా నందికొట్కూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్

మాట్లాడుతున్న తోగూర్ ఆర్థర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ నందికొట్కూరు నియోజకవర్గ అభ్యర్థి తోగూర్ ఆర్థర్ గురువారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో గల బ్రహ్మంగారి మఠం నందు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు, కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ నాయకుడు నాగ మధు యాదవ్, తదితరులు బ్రహ్మంగారిమఠంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అక్కడినుండి భారీ ఎత్తున ర్యాలీ పట్టణంలోని పటేల్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈసందర్భంగా తోగూర్ ఆర్థర్ మాట్లాడుతూ మీకు సేవ చేయడానికి వచ్చా, తాను ప్రజా సేవకుడునని అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో 5 సంవత్సరాలు సేవ చేశానని, అలాగే కరోనా సమయంలో నందికొట్కూర్ నియోజకవర్గంలో కరోనా సమయంలో సేవ చేసి వరల్డ్ బుక్ ఆఫ్ లండన్ రికార్డులో స్థానం సంపాదించడం జరిగిందన్నారు. తాను మీకు ఎమ్మెల్యే కాదని సేవకుడినని తెలిపారు. నందికొట్కూరు నియోజకవర్గానికి మంచి పేరు తేవడానికి అహర్నిశలు కృషి చేశానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గడపకు తిరిగి రాష్ట్రంలో ప్రథమ స్థానం సంపాదించానని అన్నారు. నందికొట్కూర్ నియోజ కవర్గానికి మంచి పేరు తేవడానికి రాత్రింబవళ్లు తిరిగి రెండోసారి గడ పగడపకు తిరిగారని తెలిపారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తోగురు ఆర్థర్‌ను, ఎంపీగా లక్ష్మీనరసింహ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ఎన్నికలలో దాదాపు 41 వేల ఓట్ల మెజారిటీతో గెలిచానని అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ దాస్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కర్ రెడ్డి, ఫకీర్ సాహెబ్ టి గోపాలకృష్ణ, కే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు చిట్టి రెడ్డి, ఉస్మాన్ బాష తదితరులు పాల్గొన్నారు.

ఆర్థర్ నామినేషన్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

పగిడ్యాల : నందికొట్కూరు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోగూరు ఆర్థర్ నామినేషన్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు వామపక్ష పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. లక్ష్మాపురం గ్రామం నుంచి కాంగ్రెస్ నాయకుడు భూషి గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు నామినేషన్‌కు నంది కొట్కూరు తరలి వెళ్లారు. నందికొట్కూరు బ్రహ్మంగారిమఠం నుంచి భారీ ర్యాలీతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోగురు ఆర్థర్ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్, వామ పక్ష పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మాపురం నుంచి నామినేషన్ కు తరలి వెళ్తున్న నాయకులు

జగనన్నను గెలిపించుకుంటేనే రాష్ట్ర భవిష్యత్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైసిపితోనే పేదల జీవితాలలో వెలుగులు నిండుతాయని, జగనన్నను గెలిపించుకుంటనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని నంద్యాల వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని 29వ వార్డు షాదిక్ నగర్‌లో వార్డు కౌన్సిలర్,మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, వార్డు ఇంచార్జ్ జలీల్ బాషా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్ పాలనలో జరిగిన పనులను ఇంటింటా వివరిస్తూ, మళ్లీ వైసిపిని ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మే 13న జరగబోవు ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీధర్, పామ్ షావలి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రత్నబాబు చౌదరి, మహబూబ్ బాషా, చాంద్ బాషా, హుస్సేన్ బాషా, జాకీర్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

11వ వార్డులో : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో వార్డు కౌన్సిలర్ తమిమ్ ఆధ్వర్యంలో నంద్యాల వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల ఎమ్మెల్యేగా తన భర్త శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని, ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నెరవాటి సత్యనారాయణ, బెబ్బులి దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

బీవీ కాలనీలకు ప్రత్యేక సౌకర్యాలు

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - నందవరం

'నా తండ్రి కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి హయాంలో ఇచ్చిన కాలనీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాన'ని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఇబ్రహీంపురం, కొట్టాల, మాచాపురం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రతి గ్రామానికీ తాగు, సాగునీరు అందించాలని ఉద్దేశంతో ఆర్‌డిఎస్ కుడికాలువ నిర్మాణానికి రూ.2 వేల కోట్లు మంజూరు చేయిస్తే, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ ప్రాజెక్టు ఊసే ఎత్తలేదన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా పైపులైన్లు, ఒహెచ్ఎస్ ట్యాంకు నిర్మించిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. ప్రస్తుతం వైసిపి ఐదేళ్ల పాలనలో ఏ గ్రామంలో చూసినా తాగునీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన ఆర్‌డిఎస్ కుడికాలువను పూర్తి చేసి గ్రామాల్లో తాగు, సాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీఇచ్చారు. టిడిపి సీనియర్ నాయకులు మాధవరావు దేశాయ్, వెంకటరామిరెడ్డి, గురురాజ్ దేశాయ్, ఖాసీం వలీ, చిన్న రాముడు, చంద్రశేఖర్ రెడ్డి, రైస్ మిల్ నారాయణ రెడ్డి, శంకరమ్మ, మిట్టాసోమాపురం వీరేష్, వీరారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

రోడ్ షోలో మాట్లాడుతున్న బీవీ

టిడిపి అభ్యర్థుల గెలుపునకు కృషి

- రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ

ప్రజాశక్తి - దేవనకొండ

టిడిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ గెలుపు కోసం కృషి చేస్తామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు తెలిపారు. గురువారం టిడిపి ఎంపీ అభ్యర్థి నాగరాజు వారి గ్రామానికి వెళ్లి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలో బొజ్జమ్మ దంపతులతో చర్చించారు. ఈ సందర్భంగా బొజ్జమ్మ మాట్లాడారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తామని చెప్పారు.

బొజ్జమ్మతో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి నాగరాజు

వాల్మీకులు గెలిస్తే రౌడీయిజం చేస్తారా..?

- వాల్మీకి అభ్యర్థి బరిలో ఉంటే ఓర్వలేని బాలనాగిరెడ్డి

- బీసీలు ఓటు బ్యాంకుగానే ఉండాలా..?

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బిటి.నాయుడు

- అట్టహాసంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి నామినేషన్

ప్రజాశక్తి - మంత్రాలయం

వాల్మీకులు గెలిస్తే రౌడీయిజం చేస్తారా, బీసీలు ఓటు బ్యాంకు గానే ఉండాలా అని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, బిజెపి ఇన్‌ఛార్జీ పురుషోత్తంరెడ్డి ప్రశ్నించారు. గురువారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం రాఘవేంద్ర రెడ్డి నామినేషన్ అట్టహాసంగా సాగింది. టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, పురుషోత్తం రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జ్ బి.లక్ష్మన్నలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అబోడే హోటల్ నుంచి రాఘవేంద్ర సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళికి అదజేశారు. అనంతరం రాఘవేంద్ర సర్కిల్‌లో భారీగా తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తల మధ్య క్రేన్ సహాయంతో భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వాల్మీకుల ఓట్లతో గెలిచిన బాలనాగిరెడ్డి ఒక వాల్మీకి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తే ఓర్వలేకున్నారని విమర్శించారు. టిడిపి అభ్యర్థి గెలిస్తే గ్రామాల్లో రౌడీయిజం మొదలవుతుందని విమర్శించడం తగునా అని ప్రశ్నించారు. అసలు బీసీలు లేకుండా బయటకు రాని బాలనాగిరెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. మంత్రాలయం నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. ఇసుక, మద్యం అక్రమ రవాణా, మట్కా వంటి అక్రమాలకు పాల్పడి బాలనాగిరెడ్డి కుటుంబం ప్రతి మండలంలో దోచుకుంటున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న బాలనాగిరెడ్డిని ఓడించి ఇంటికి పంపే సమయం దగ్గర పడిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజుకు, ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఉలిగయ్య, కోసిగి ముత్తు రెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, సురేష్ నాయుడు, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

రాఘవేంద్రరెడ్డికి గజమాల వేస్తున్న నాయకులు

ఆదోని అభివృద్ధే లక్ష్యం

- ఇండియా వేదిక అభ్యర్థి రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని సమగ్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ఇండియా వేదిక అభ్యర్థి రమేష్ యాదవ్ కోరారు. గురువారం ఆదోని నియోజకవర్గంలో ఆయన ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని కాజీపుర, జిరంగి గడ్డ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆదోని అభివృద్ధి వెనుకబడిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే పరిశ్రమలు స్థాపించి సాగు, తాగునీటి కొరత లేకుండా ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీఇచ్చారు. మూతపడిన పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు. సాంకేతికపరంగా అభివృద్ధి పరిచేందుకు ఆయా కంపెనీల బ్రాంచీలను నెలకొల్పేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. బిజెపి, టిడిపి, జనసేన కూటమిని నమ్మవద్దని తెలిపారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రత్యేక హోదాను మరచి ప్రధాని మోడీకి తొత్తుగా మారారని ఎద్దేవా చేశారు. ప్రచారానికి వెళ్లిన రమేష్ యాదవ్, ఇండియా వేదిక బృందానికి ప్రజలు స్వాగతం పలికారు. నాయకులు దేవిశెట్టి ప్రకాష్, దిలీప్ ఢోకా, అజయ్ బాబు, లక్ష్మారెడ్డి, రాజు, వెంకటేష్, పిఎస్.గోపాల్, నాగరాజు, యువ నాయకులు వంశీ, తాయన్న, తిప్పన్న ఉన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న రమేష్ యాదవ్

అంబాపురంలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - బేతంచర్ల

మండలంలోని అంబాపురం గ్రామంలో గురువారం నాడు వైసిపి నేతలు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని అన్నారు. డోన్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ప్రజలు చూసి ఫ్యాన్ గుర్తులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ మురళీకృష్ణ, మండల కన్వీనర్ తిరుమలేశ్వర రెడ్డి, సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు, మద్దిలేటి స్వామి చైర్మన్ సీతారామ చంద్రుడు, మాజీ మద్దిలేటి స్వామి చైర్మన్ లక్ష్మీ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గూని నాగరాజు, గోర్లగుట్ట వెంకీ రెడ్డి, అరవేటి చంద్రశేఖరయ్య, అంబాపురం ప్రజలు పి చంద్రశేఖర్ రెడ్డి,ఎంపిటీసీ రామచంద్రారెడ్డి, వై వెంకటేశ్వర్లు, దాసరి మద్దయ్య, గంగాధర రావు, యామన్న, పి మాధవస్వామి, పుల్లెం నారాయణ, కోన బాలమది, కోకిల తిమ్మరాజు, సంపతి రామ మోహన్ రెడ్డి ప్రజలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నేతలు

ఒక్క ఛాన్స్ ఇవ్వండి : బుట్టా రేణుక

ప్రజాశక్తి - నందవరం

'మీ ఇంటి ఆడబిడ్డకు ఒక్క ఛాన్స్ ఇవ్వాల'ని వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. గురువారం మండలంలోని గురుజాల, రాయచోటి, నాగలదిన్నె గ్రామాల్లో వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని చెప్పారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ఏ గ్రామం నుంచి, ఎవరు వచ్చి సమస్య ఉందని తెలిపినా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అందుకు ప్రజలందరూ మే 13న జరిగే పోలింగ్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బుట్టా శివ నీలకంఠ, వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్ షోలో మాట్లాడుతున్న బుట్టా రేణుక

బాలనాగిరెడ్డిని మరోసారి గెలిపించండి

- టిటిడి పాలకమండలి సభ్యులు సీతారామిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపి అభ్యర్థిగా బరిలో ఉన్న తన తమ్ముడు వై.బాలనాగిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి కోరారు. గురువారం స్థానిక తుంగభద్ర నదీతీరంలో ఉన్న కల్పవృక్ష షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ప్రతి దుకాణానికీ వెళ్లి బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డికి, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించి సహకరించాలని కోరారు. అంతకుముందు గ్రామదేవత మంచాలమ్మ, శ్రీరాఘవేంద్ర స్వామి మూలబృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్రాంత తహశీల్దార్ వర్మ, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి ఉన్నారు.

మాట్లాడుతున్న సీతారామిరెడ్డి

సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా శ్రీనివాసులు నామినేషన్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ సమాజ్ వాది పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన సమాజ సేవకులు, బృందావనం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఈపనగండ్ల శ్రీనివాసులు గురువారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి మల్లికార్జున రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ్ వాది పార్టీ తరపున తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగానని, తన విజయానికి ప్రజలందరూ సహకరించాలని ఓటర్లను కోరారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న శ్రీనివాసులు

తాగు, సాగునీటికి ప్రత్యేక ప్రాధాన్యత : కోట్ల

ప్రజాశక్తి - బేతంచెర్ల

డోన్ నియోజకవర్గంలో తాగు, సాగునీరుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పదవ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో మద్దిలేటి స్వామి ముఖద్వారం నుండి గ్రామ పురవీధుల గుండా కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి కి గజమాలతో డప్పు వాయిద్యాలు, మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. స్థానిక సుంకులమ్మ దేవాలయం సర్కిల్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడారు. పట్టణంలో గ్రామాలలో రోడ్లు వేసినంత మాత్రాన అభివృద్ధి కాదని, ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి అని అన్నారు. ఎన్నికల్లో సైకిల గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, బుగ్గన ప్రసన్నలక్ష్మి, తిరు మలేష్ చౌదరి, షేక్షావలి చౌదరి, రాష్ట్ర క్రిస్టియన్ కార్యదర్శి మేకల నాగరాజు, పారిశ్రామికవేత్త భీమారెడ్డి, కెవి సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

ఆలూరులో ఎగిరేది వైసిపి జెండానే

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి - ఆస్పరి

ఆలూరు నియోజకవర్గంలో ఎగిరేది వైసిపి జెండానే అని వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి ధీమా వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధిని చూసి గురువారం ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలోని 50 కుటుంబాలు టిడిపిని వదిలి వైసిపిలో చేరాయి. ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సమక్షంలో టిడిపి నాయకులు రామాంజనేయులు, తిమ్మప్ప, భీమన్న, మల్లికార్జున, రంగన్న, తిమ్మప్ప, రామాంజి, సుంకన్న, మల్లి, పెద్ద సుంకన్న, సుధాకర్, అర్జున్, రంగన్న, సూరి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో కులం, మతం, ప్రాంతం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ సారథి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని, ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఆలూరులో వాల్మీకి అధ్యక్షులు మాజీ ఎంపిటిసి భాస్కర్, నాని ఆయన అనుచరులతో కలిసి 100 కుటుంబాలు వైసిపిలో చేరాయి.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విరుపాక్షి

ప్రజలారా ఆలోచించి ఓటు వేయండి

- మేలు చేసే ఎమ్మెల్యేను ఎన్నుకోండి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజలకు మంచి చేసే అభ్యర్థిని ఎమ్మెల్యేగా పెంచుకోవాలని టిడిపి కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. గురువారం కోడుమూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశానుసారం నేడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలంలోని ఎల్.పేట గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. విష్ణుసేన అధ్వర్యంలో చేపట్టిన పలు సేవ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కర పత్రం అందజేశారు. మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. ఎన్నికలో టిడిపిదే విజయ మని చెప్పారు. వైసిపి నేతలు ఆర్భాటాలు తప్ప అభివద్ధి చేసింది ఏమీ లేదన్నారు. కనీసం మౌలిక వసతులు కల్పించడంలో కూడా ఇక్కడి నాయకులు విఫలం అయ్యారన్నారు. గెలుస్తామనే విశ్వాసం తమకు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న హనుమన్న శ్రీరాములు ,విజయ్ కుమార్ ,ఓబులేష్ ,కష్ణుడు రామాంజ నేయులు, నాగేశ్వరరావు, శ్రీనివాసులు చిన్న ఎల్లయ్య ,నాగరాజు చంద్రన్న ,హరిజన చిన్న దస్తగిరి, పిక్కిలి శివకుమార్, మండల, గ్రామ, బూత్ స్థాయి కార్యకర్తలు,టిడిపి, జనసేన అభిమానులు, విష్ణుసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బొగ్గుల దస్తగిరి

చంద్రబబుతోనే రాష్ట్ర అభివృద్ధి : అఖిలప్రియ

ప్రజాశక్తి - రుద్రవరం

రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ఆళ్లగడ్డ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం మండలంలోని ముత్తలూరు, నరసాపురం, తిప్పారెడ్డిపల్లె, టి లింగందిన్నె, ఆర్ నాగులవరం, రుద్రవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె రోడ్డు షో నిర్వహించి ప్రధాన సెంటర్లలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ఆరోపించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అటు ప్రజలను,. ఇటు రైతులను దోచుకుతింటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇటువంటి వారికి రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థిగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

పార్టీలకు, కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే, ఎంపీ

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసీపీ పాలనలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం కోవెలకుంట్ల మండలం అమడాల, సౌరదిన్నె, గుంజలపాడు, పొట్టిపాడు గ్రామాలలో ఎమ్మెల్యే, ఎంపీలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచ బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

యనకండ్ల గ్రామంలో ఎమ్మెల్యే సతీమణి ప్రచారం : మండలంలోని యనకండ్ల గ్రామంలో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కాటసాని జయమా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు .

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

వైసిపి యూత్ జనరల్ సెక్రెటరీ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాబోయే ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగిస్తుందన్న సంకేతాల నేపథ్యంలో నంద్యాలలో టిడిపిలోకి భారీగా వలసల పరంపర కొనసాగుతోందని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. గురువారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు రాయలసీమ రీజినల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బలిజ కాపు సేవా సమితి వ్యవస్థాపకులు దండే దస్తగిరి వైసిపి నంద్యాల టౌన్ యూత్ జనరల్ సెక్రెటరీ , బలిజ కాపు సేవా సమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట నరేష్ వారితోపాటు 200 మంది వైసిపిని వీడి మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ శిల్పా కుటుంబాన్ని నమ్ముకున్న నాయకులను కార్యకర్తలను ప్రజలను విస్మరించడమే వారు పనిగా పెట్టుకున్నారని వారికి గౌరవం ఇవ్వడం లేదన్నారు. టిడిపి అభ్యర్థులను మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏ వి ఆర్ ప్రసాద్ , రాజారాం , ఎల్ఐసి రామయ్య , పునులూరు పుల్లయ్య , నంద్యాల టౌన్ టిడిపి అధ్యక్షులు మునియార్ ఖలీల్ , సూలం శ్రీనివాసులు (బుజ్జి) , నూనెపల్లె విగ్నేష్ , జనసేన నాయకులు సుధాకర్ , రవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ ఎం డి ఫరూక్,డా. శబరి ల సమక్షంలో టీడీపీ లో చేరిన దండే దస్తగిరి, ఆయన కుమారులు

ఇంటింటి ప్రచారం చేస్తున్న నేతలు

సిపిఎం తరుపున ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని తాండ భూపనపాడు,పాణ్యం 1వ వార్డు నందు సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ తరుపున రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకుడు ప్రతాప్,వెంకటాద్రి తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి,వైసిపి పార్టీలు రెండు అమలు కానీ మోస పూరిత హామీలు ఇస్తున్నాయన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేశాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సిపిఎంకు ఓటు వేసి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలని కోరారు. కళాకారులు డప్పులు మోయిస్తు ప్రజలను చైతన్య పరిచారు.

3న వేతనంతో కూడిన సెలవు

ప్రజాశక్తి - ఆత్మకూర్

వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజు అసంఘటితరంగా కార్మికులకు వేతనంతో కూడిన సెలవును ప్రభుత్వం ప్రకటించిందని ఆత్మకూరు సహాయ కార్మిక అధికారిని సారా మార్గ రేట్ తెలిపారు. గురువారం నాడు ఆమె విలేకరులతో మాట్లాడుతూ పట్టణం లోని హోటళ్ళు, దుకాణాలు ఇక్కడ షాపులలో పనిచేసే ఓటర్లకు యజమాన్యం సెలవుతో కూడిన వేతనం చెల్లించవలసి ఉంటుందన్నారు. ఎవరైనా ఈ విషయాన్ని అధిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమించ రాదు

పబ్లిక్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో ఉన్న ప్రజలందరూ ఎన్నికల నిబం ధనలు అతిక్రమించరాదని ఎంపీడీఓ జవహర్ బాబు సూచించారు. గురువారం మండలంలోని గువ్వలకుంట్ల, బండినాయిని పాలెం, కొత్తపల్లి గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పబ్లిక్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఎవరు కూడా అతిక్రమించ రాదు అన్నారు. గ్రామాల్లో పలు ప్రదేశాలలో ఎక్కడైన పోస్టర్లు, బ్యానర్లు ఉంటే తొలగించామని చెప్పారు. కొన్ని చోట్ల శిలాఫలాకాలకు అతికించిన పేపర్లు తొలగిపోవడంతో వాటిని మరల అతికించామని చెప్పారు. బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించేవారు ముందుగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది హరినాథ్ తదితరులు ఉన్నారు.

బిసి జనార్దన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం : టిడిపి

ప్రజాశక్తి - అవుకు

బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీసీ జనార్దన్ రెడ్డితోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం అవుకు మండలంలోని నిచ్చెనమెట్ల, లింగంబోడు గ్రామాల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గళం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ జనార్దన్ రెడ్డి ఓట్లు వేసి, వేయింటి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిచ్చెన మెట్లలో ప్రజా గళం నిర్వహిస్తున్న కాటసాని చంద్రశేఖర్ రెడ్డి

తిరుగులేని ఫలితాలతో 'ఎస్‌డిఆర్ ఆకాంక్ష' విజయభేరి

అభినందన సభలో మాట్లాడుతున్న డీఎస్పీ కే. రవీంద్రనాథ్ రెడ్డి

విద్యార్థులను అభినందన డిఎస్పి రవీంద్రనాథ్ రెడ్డి, కళాశాల చైర్మన్ కొండారెడ్డి తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జేఈఈ మెయిన్-2024 ఫలితాల్లో ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజీ విద్యార్థులు అద్భుతమైన విజయాన్ని సాధించారు. జి.తేజేశ్వర్ ఆల్ ఇండియా 293వ ర్యాంక్, ఎం.మోహన కృష్ణా 888వ ర్యాంక్ కైవసం చేసుకున్నారు. ఎం.మోహన కృష్ణా 99.95 పెర్సెంటైల్‌తో రాయలసీమలోనే మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. కే.జితేంద్ర- 99.36 పెర్సెంటైల్, కే. నాగ పవన్ కుమార్- 97.63, వి.కార్తికేయ రెడ్డి 96.78, 90 పెర్సెంటైల్ 22 మంది అద్భుతమైన ఫలితాలను సాధించారు. గురువారం కళాశాలలో జరిగిన విద్యార్థుల అభినం దన సభకు ముఖ్య అతిథులుగా డిఎస్పి కే.రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ గెలివి సహదేవుడు, టు టౌన్ సిఐ మంజునాథ్ రెడ్డి, ఎస్‌విఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ ఎస్.వెంకట రామిరెడ్డిలు విచ్చేసి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను కళాశాల చైర్మన్ యస్.కొండా రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా అత్య ధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ ఫలితాలు రావడానికి కారణం తమకు బోధించిన తమ అధ్యాపకు లు, అధ్యాపకేతర బృందమని తెలియజేశారు. అందుకు కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర బృందం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

చివరి రోజు 15 నామినేషన్లు

ప్రజాశక్తి - ఆత్మకూర్

శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసే వారి సంఖ్య గురువారం నాడు 15 మంది నామినేషన్లను వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా, ప్రాంతీయ పార్టీల అభ్యర్థులుగా, జాతీయ పార్టీల అభ్యర్థులుగా పలువురు నామినేషన్లు వేశారు. శ్రీశైలం నియోజకవర్గంలో మొత్తం 41 నామినేషన్లు వేసినట్లు స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారిని సుధారాణి తెలిపారు.

టిడిపి ఎన్నికల నగర బాట శంఖారావం కార్యక్రమంలో ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

జేఈఈ (మెయిన్స్)లో

రావుస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జేఈఈ (మెయిన్స్) ఫలితాలలో రావుస్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పా రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ బి. వేంకకట కార్తికేయ శర్మ 98.651 పెర్సెంటైల్ 23 సాధించారని తెలిపారు. మొత్తం 29 మంది విద్యార్థులు అడ్వాన్స్డ్ కు అర్హత సాధించారని తెలిపారు. గత 33 సంవత్సరా ములుగా రావుస్ కళాశాల నందు ఎంపీసీ జే ఈ ఈ మెయిన్స్ బైపీసీ వారికి నీట్ కోచింగ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టాప్ టెన్ లెక్చరర్ ల చేత కోచింగ్ ఇప్పిస్తున్నామని తెలిపారు. అందుకు ఫలితంగానే అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. ఒక కళాశాల జూనియర్ ఇంటర్ ఫలితాల నందు గాని, సీనియర్ ఇంటర్ ఫలితాల నందు గాని జాతీయ స్థాయి పరీక్షలైన జే ఈ ఈ మెయిన్స్, నీట్ ఫలితాల నందు కూడా తమ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారన్నారు. విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను కళాశాల చైర్మన్ అప్పా రావు అభినందించారు. ఈ కార్యక్రమములో కళాశాల డైరెక్టర్ ఏ . మోనిచంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులతో కళాశాల చైర్మన్ అప్పారావుతదితరులు

నందికొట్కూరులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, టీడీపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టిడిపి ఇన్చార్జ్, గౌరువెంకటరెడ్డి పిలుపు మేరకు నందికొట్కూరు పట్టణంలోని 3, 10, 24 వార్డులలో ఇంచార్జ్, ఆధ్వర్యంలో నందికొట్కూరు టిడిపి నాయకులు మాండ్ర లింగారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యలు డోర్ టు డోర్ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాయర్ జాకీర్, జమీల్, అయ్యన్న సురేంద్ర, టౌన్ ఇంచార్జ్, భాస్కర్ రెడ్డి, ముర్తుజావలి, ముస్తాఫ్, రసూల్ ఖాన్ అప్సర్, తౌఫిక్, బాబ్జి, జావీద్, సమీర్, ఖాజాఖాన్ ముహమ్మద్ సత్తార్, రఫీ నబి సహేబ్, షేక్షావలి, వడ్డే శ్రీను, మట్ట, వంశి, బి శివ శంకర్, చాంద్ బాషా , చిన్న హుస్సేన్, పెద్ద హుస్సేన్, వలి, వెల్డింగ్ రఫీ, ఇస్మాయిల్, ఖాదర్, బుడగ జంగాల మధు, బుడగ జంగాల శేఖర్, బుడగ జంగం లక్ష్మయ్య, బుడగ జంగం ధూపం శేఖర్, బుడగ జంగం ధూపం శీను, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నంద్యాల ఎంపీ అభ్యర్థి జె. లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్ల నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల మోహన్ రావు, దాసరి చింతలయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి ఎంపీగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వైసీపీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. ప్రత్యేక హోదా హామీ విస్మరించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేకహోదా మీద తొలి సంతకం చేస్తామన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళా అకౌంట్‌లో సంవత్సరా నికి లక్ష రూపాయలు, ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షలు, రైతు రుణమాఫీ రూ. 2 లక్షల వరకు, యువతకు శిక్షణ కల్పించి ప్రతి నెలా రూ. 8500, ఉపాధి కూలీలకు వేతనం రూ. 400లు, ప్రతి ఇంటిలో ఇద్దరి వృద్ధులకు నెలకు రూ. 4 వేలు పింఛన్, వికలాంగులకు రూ. 6 వేలు, పంటలకు గిట్టుబాటు ధరతర వాటిని అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీ అభ్యర్థి జె.లక్ష్మీ నరసింహ యాదవ్

ఎన్నికల ప్రత్యేక పోలీస్ పరిశీలన అధికారికి ఎస్పి స్వాగతం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాకు విచ్చేసిన ఎన్నికల ప్రత్యేక పోలీస్ పరిశీలకులు హిమాన్షు శంకర్ త్రివేదిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా ఎస్పీ కే .రఘువీర్ రెడ్డి గురువారం పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలో తీసుకుంటున్న భద్రతాపరమైన ముందస్తు చర్యలు గురించి క్లుప్తంగా వివరించారు.

ఎన్నికల ప్రత్యేక పోలీస్ పరిశీలన అధికారికి స్వాగతం పలుకుతున్న జిల్లా ఎస్పీ

రూ.కోట్లలో ఆదాయం

- అభివృద్ధి మాత్రం శూన్యం
- కనీస సౌకర్యాల్లేక అల్లాడుతున్న భక్తులు
- లెక్కలు చెప్పని వక్ఫ్ బోర్డు అధికారులు
- అందిన కాడికి దొండుకోవడానికి పోటీ
- ఎల్లార్తి షేక్షావలీ, షాషావలీ దర్గాలో తంతు..

ప్రజాశక్తి - హోళగుంద

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎల్లార్తి షేక్షావలీ, షాషావలీ దర్గాకు రూ.కోట్లలో ఆదాయం వస్తోంది. అభివృద్ధి మాత్రం ఆమడదూరంలో ఉంది. కనీస సౌకర్యాలు మురుగుదొడ్లు, తాగునీరు లేక భక్తులు అల్లాడుతున్నారు. వచ్చిన ఆదాయంతో అభివృద్ధి పనులు చేపట్టకపోవడమే కాకుండా లెక్కలు కూడా చెప్పడం లేదని భక్తులు మండిపడుతున్నారు. ఇందులో కొందరు 'సందులో సడేమియ్యా' అంటూ అధికారంలో ఉన్న నాయకులపై ఒత్తిడి తెచ్చి వచ్చిన కాటికి దండుకోవడానికే ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

సౌకర్యాల్లేక దర్గా ఆవరణలోనే కూర్చున్న భక్తులు

మండలంలోని ఎల్లార్తి దర్గా దర్శనం నిమిత్తం తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఆంధ్రా రాష్ట్రం నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. కానీ ఇక్కడ మరుగుదొడ్లు ఉండవు. తాగునీరు లేదు. వచ్చిన ఆదాయం ఎక్కడికి వెళ్తుందో.. ఎవరెవరి జేబులోకి వెళ్తుందో అర్థం కాని పరిస్థితి ఉంది. 'కంచె చేను మేసిన' చందంగా ఉన్నతాధికారులే దోచుకుని, దాచుకోవడం వల్ల అభివృద్ధి జరగడం లేదని మండల ప్రజలు మండిపడుతున్నారు.

మహిళల దుస్థితి వర్ణణాతీతం

ఇక్కడికి వచ్చే మహిళా భక్తుల దుస్థితి వర్ణణాతీతం. మల విసర్జనకు వెళ్లాలంటే బహిరంగ ప్రదేశాల్లో, లేక చుట్టూ ఉన్న కొండ ప్రాంతాలకు వెళ్లక తప్పడం లేదు. ఏదైనా జరగరానిది జరిగితే వారి పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గదుల్లేక అరకొర నీటితో ఆరుబయటే స్నానాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని మహిళా భక్తులు వాపోతున్నారు.

ఇక్కడ ప్రతి దానికో రేటు

ఎల్లార్తి షేక్షావలీ దర్గాలో ప్రతి దానికో రేటు ఉంది. జంతు బలిదానం చేయడానికి రూ.500, టెంకాయ కొట్టడానికి రూ.50, గదులు రూ.500 ఇలా ప్రతి దానికీ ఓ రేటు పెట్టి భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇక్కడున్న రేట్లు ఏ దేవాలయంలో కూడా ఉండవని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వక్ఫ్ బోర్డు అధికారులను నిలదీసిన గ్రామస్తులు, భక్తులు

వచ్చిన ఆదాయం ఎక్కడికి వెళ్తుందని, అభివృద్ధి ఏమీ జరగడం లేదని గ్రామస్తులు, భక్తులు వక్ఫ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అబ్దుల్ కుదుస్, సూపరింటెండెంట్ హైదర్‌ను నిలదీశారు. గురువారం హుండీ లెక్కింపునకు అధికారులు వచ్చారు. ఇక్కడ ఎలాంటి అభివృద్ధీ జరగడం లేదని, హుండీ లెక్కింపు సమాచారాన్ని చెప్పకుండా లెక్కింపు ఎలా చేపడతారని వాగ్వాదానికి దిగారు. సమస్య పెద్దదవుతుందని గుర్తించి, పక్కనే ఉన్న ఎస్ఐ పెద్దనాయుడు పోలీసులతో కలిసి అదుపులోకి తెచ్చారు. వారు మాట్లాడుతూ... హుండీ లెక్కింపునకు రాలేదని, ఇక్కడ సమస్యలు ఉన్నాయని తమ దృష్టికి రావడంతో విచారణ నిమిత్తం వచ్చామని తెలిపారు. హుండీ లెక్కింపు చేయడం దారుణమని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

అధికారులను నిలదీస్తున్న భక్తులు

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీసీవై పార్టీ అభ్యర్థి

చివరి రోజు 9 నామినేషన్లు

ప్రజాశక్తి- ఆలూరు

ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా గురువారం చివరి రోజు 9 నామినేషన్లు వచ్చాయని ఆర్ఒ రాము నాయక్ తెలిపారు. బీసీవై పార్టీ అభ్యర్థి ఎన్.మోహన్ ప్రసాద్, టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ నామినేషన్ పత్రాలను అందజేశారు. వైసిపి నుంచి బి.విరుపాక్షి, బి.రామాంజనమ్మ నామినేషన్ పత్రాలను తనయుడు చంద్రశేఖర్ అందజేశారు. ఇండిపెండెంట్లు రోసప్పగారి లోకనాథ్, బుడగజంగాల ఇప్పే లక్ష్మన్న, నల్లబోతుల వన్నూరప్ప, మహసూల్ అమనుల్లా, బాపలదొడ్డి సత్యన్న నామినేషన్ పత్రాలు అందజేశారు. మొత్తం 25 నామినేషన్లు వచ్చినట్లు ఆర్ఒ తెలిపారు. నేడు నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవంపై ర్యాలీ

ప్రజాశక్తి - దేవనకొండ : ప్రపంచ మలేరియా దినోత్సవం సం దర్భంగా దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం డాక్టర్ కల్యాణ్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మలేరియా వ్యాధి గురించి వైద్య సిబ్బంది అవగాహన కల్పించి సచివాలయం పరిధిలో ప్రజలకు తెలియజేయాలన్నారు. వచ్చే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను ప్రజలకు వివరించాలని కోరారు. సబ్ యూనిట్ అధికారి సాయిబాబా, సూపర్‌వైజర్లు రంగస్వామి, జయలక్ష్మి, హనుమంతమ్మ, శ్రీధర్ పాల్గొన్నారు.

వైభవంగా సిద్ధ రామేశ్వర కల్యాణోత్సవం

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో వెలసిన శ్రీసిద్ధ రామేశ్వర కల్యాణోత్సవం గురువారం వైభవంగా జరిగింది. పూజారి కాళ్లతో తంతే మంచిదని చిన్నహోతూరు గ్రామస్తుల నమ్మకం. వీరభద్ర స్వామి దేవాలయం నుంచి పూజారి త్రిశూలం చేత పట్టి, రాగి పాత్రలు నెత్తిన పెట్టుకొని తన్నుల కోసం భక్తులు ఎదురు చూస్తూ ఆయన రాగానే భక్తులు తన్నుల తినడానికి ఎగపడ్డారు. సిద్ధ రామేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో ఐదు రోజుల ముందే ఐదు కాలనీల్లో 5 గుంతలు తీసి గులాబీ రంగుతో నింపుతారు. ఆ గులాబీ రంగు నీటిని స్వామి వారికి సమర్పించి, అనంతరం గ్రామంలో చిన్న, పెద్ద, మహిళ అని తేడా లేకుండా ఒకరిపైఒకరు రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకుంటారు. ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి నందికోలు సేవ పుర వీధుల గుండా మేళతాళాలతో తీసుకెళ్లి, అనంతరం యథాస్థానానికి చేరుకోవడంతో ఉత్సవం ముగుస్తుంది. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంజునాథ్, సర్పంచి హరికృష్ణ, ఎంపిటిసి మౌనిక, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, విశ్రాంత విఆర్ఒ వీరభద్ర గౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

కాలుతో తంతున్న పూజారి

రంగులు చల్లుకుంటున్న ప్రజలు

నామినేషన్ వేస్తున్న ఇండియా వేదిక అభ్యర్థి రమేష్ యాదవ్

నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అభ్యర్థులు

ప్రజాశక్తి - ఆదోని

నామినేషన్‌కు దాఖలుకు గురువారం చివరి రోజు కావడంతో ఎమ్మెల్యే అభ్యర్థిత్వం వివరాలు సమర్పించేందుకు పోటెత్తారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ ఆఫీసర్ ఛాంబర్‌లో ఆదోని 146వ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను అందజేశారు. వైసిపి తరపున జయమనోజ్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్ మూడో సెట్, స్వతంత్ర అభ్యర్థులుగా జి.జయన్న, ప్రభాత్ రెడ్డి, బి.నాగరాజు, బిజెపి తరపున మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, చంద్రకళ వేర్వేరుగా నామినేషన్ పత్రాలను అందజేశారు. ఎన్నికల నిబంధనలను పాటిస్తూ అనుచరులతో పత్రాలు దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు అభ్యర్థులు నడుచుకోవాలని తెలిపారు. శుక్రవారం దరఖాస్తుల పరిశీలన ఉందని, సమయపాలన పాటించాలని అభ్యర్థులకు సూచించారు.

బ్యాంకు ఖాతా నుంచే అభ్యర్థుల ఖర్చులు జరగాలి

ఆదోని ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులు బ్యాంకు ఖాతా నుంచే జరగాలని ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఆయన మాట్లాడుతూ... కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అభ్యర్థి రూ.40 లక్షలకు మించి ఖర్చు చేయరాదన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థిని గెలిపించండి

సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య

ప్రజాశక్తి - కోసిగి

ఇండియా వేదిక మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ దొరను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం సీనియర్ నాయకులు కె.మల్లయ్య, రాముడు కోరారు. సిపిఎం మంత్రాలయం నియోజకవర్గ సీనియర్ నాయకులు గురువారం మురళీకృష్ణ దొర నివాసానికి వెళ్లి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కూడా కాలరాస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలోని వైసిపి ప్రజలపై భారాలు వేస్తూ నియంత పాలన కొనసాగిస్తోందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. అలాంటి పార్టీతో టిడిపి జతకట్టి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తోందని తెలిపారు. ప్రజలు బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న వైసిపి, టిడిపిని ఓడించాలని కోరారు. ఇండియా వేదిక అభ్యర్థికి (కాంగ్రెస్) ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పెద్దకడబూరు మండల నాయకులు పరమేష్, హనుమంతు, మహదేవ, కౌతాళం మండల కార్యదర్శి ఈరన్న, కోసిగి వీరేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని కలిసి మద్దతు ప్రకటిస్తున్న సిపిఎం నాయకులు

8 గడ్డివాములు దగ్ధం

భారీ నష్టం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని బదినేహాల్ గ్రామంలో 8 గడ్డివాములు దగ్ధమయ్యాయి. భారీ నష్టం వాటిల్లింది. గురువారం ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఒక దానికి ఒకటి కాలిబూడదయ్యాయి. 8 గడ్డివాములతోపాటు ఒక గుడిసె కూడా దగ్ధం కావడంతో ఆర్థికంగా నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. దాసరి శీను, వీరేష్, శాంతప్ప, గురుమూర్తి, దాసరి నర్సప్ప, వెంకోబా, రామయ్య మరి కొంతమందికి చెందిన గడ్డివాములు దగ్ధం కావడంతో సుమారు రూ.12 లక్షల నష్టం జరిగిందని తెలిపారు. గడ్డివాములకు వ్యాపించిన మంటలను ఆర్పేందుకు గ్రామస్తులు ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాలేదు. ఆదోని నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసింది.

దగ్ధమవుతున్న గడ్డివాములు

ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఏడుగురు నామినేషన్లు

ప్రజాశక్తి - మంత్రాలయం

నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఏడుగురు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ తెలిపారు. గురువారం చివరి రోజు కావడంతో టిడిపి అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయగా, ఆయన భార్య యశోదమ్మ స్వతంత్ర అభ్యర్థిగాను, కాంగ్రెస్ అభ్యర్థిగా మురళీ కృష్ణ దొర రెండో సెట్‌ను దాఖలు చేశారు. బీఎస్పీ అభ్యర్థిగా గుడిపి సామేలు, స్వతంత్ర అభ్యర్థులుగా పి.రాఘవేంద్ర రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, కురువ నాగిరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న అభ్యర్థి

ముగిసిన నామినేషన్ల పర్వం

- నియోజకవర్గంలో 23 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - ఆదోని

ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ల పర్వం గురువారంతో ముగిసింది. నియోజకవర్గంలో మొత్తం 23 నామినేషన్లు దాఖలయ్యాయని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. ఈనెల 26న స్క్రూట్నీ, 27, 29న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ

ఇంటింటి ప్రచారంలో వైసిపి అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్

నగరాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

తనను గెలిపిస్తే కర్నూలు నగరాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కర్నూలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి.ఇంతియాజ్ అన్నారు. 'ఇంటింటికి ఇంతియాజ్ 'కార్యక్రమంలో భాగంగా గురువారం కర్నూలు నగరంలోని 9వ వార్డు శంకర్ బూంది సందులో ఆయన మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి. మోహన్ రెడ్డి, వైసిపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ మన కర్నూలు న్యాయ రాజధానిగా ఉండాలంటే కచ్చితంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

అభివృద్దే మా ధ్యేయం

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

అభివృద్ధి మాధ్యేయం, సంక్షేమం మా లక్ష్యమని కోడుమూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. గూడూరు పట్టణంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించిన కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి ఎంపీ అభ్యర్థి బివై రామయ్య కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ప్రజలను కోరారు. గూడూరులో ఆయనకు ఘన స్వాగతం పలికారు. నాయకులు మాట్లాడుతూ జగనన్న అభివృద్ధి ధ్యేయంగా, సంక్షేమ పథకాలు పేదలకు అందడమే లక్ష్యంగా ముందుకు సాగి అనేక మందికి పేదలకు లబ్ది చేకూర్చారని అన్నారు.. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే వచ్చాయని అన్నారు.. చంద్రబాబు హయాంలో సంక్షేమ పథకాలు అందాలంటే మధ్యవర్తులకు లంచాలు ఇచ్చేవారని గుర్తు చేశారు. మధ్యవర్తులు దళారులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి డబ్బులు పడుతున్నాయన్నారు.

విలేకరి భౌతిక కాయానికి నివాళి

ప్రజాశక్తి-వెల్దుర్తి

వెలేకరి భౌతిక కాయానికి నివాళి

వెల్దుర్తి పట్టణంలో బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాత్రికేయుడు బెస్త నరేష్ మృతదేహానికి వైసిపి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి తనయుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి గురువారం వెల్దుర్తి వైసిపి మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డితో కలిసి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. నరేష్ కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు. వెల్దుర్తి మండల విలేకరులు అమీర్, సుదర్శన్ రెడ్డి, తాజ్ బాబా, చంద్రశేఖర్, ఓమేంద్రబాబు, ఈశ్వరయ్య ,శేఖర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నరేష్ గతంలో ప్రజాశక్తి విలేకరిగా దాదాపు 15 సంవత్సరాలు సేవలందించారు. కర్నూలు జిల్లా ప్రజాశక్తి జనరల్ మేనేజర్ నరసింహ, డెస్క్ ఇన్‌ఛార్జి పానుగంటి చంద్రయ్య, డివిజన్ ఇన్‌ఛార్జి ఎల్లా గౌడ్ నరేష్ కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న జిలానీబాష, బాబురావు

కాంగ్రెస్ అభ్యర్థిగా జిలాని భాషా నామినేషన్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జిలాని బాష గురువారం రిటర్నింగ్ అధికారి భార్గవ తేజకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆయన వెంట డిసిసి అధ్యక్షుడు కె. బాబురావు జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ అనంతరత్నం ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిలాని భాష మాట్లాడుతూ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలులో రాష్ట్రంలోనే రోల్ మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.బిజెపికి మద్దతు ఇస్తున్న తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ జనసేన పార్టీలను ఓడించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యం

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నామినేషన్ పత్రాలను కలెక్టర్‌కు అందజేస్తున్న రాం పుల్లయ్య యాదవ్, బాబురావు

రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలు అమలు చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి జి.రాంపుల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం కర్నూలు ఎంపి అభ్యర్థిగా ఆయన బిపారంతో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి జి. సృజనకు అందజేశారు. ఆయనతోపాటు డిసిసి అధ్యక్షుడు కె.బాబురావు కాంగ్రెస్ నాయకులు నరసింహులు యాదవ్ ఉన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపితో నైతికంగా పొత్తు పెట్టుకున్నా టిడిపి, జనసేన , అనైతికంగా మద్దతిస్తున్న వైసిపి పార్టీలను ప్రజలు ఓడించాలన్నారు. విభజన అనంతరం పదేళ్ల పాటు రాష్ట్రం వెనకబడి ఉందన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక తరపున బరిలో నిలిచిన అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుకు నేడు ఆఖరు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల విధినిర్వహణలో ఉన్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగానికి దరఖాస్తు చేసుకునేందుకు శుక్రవారంతో గడువు ముగుస్తుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల గడువు కూడా ముగియడంతో పాటు పరిశీలన ప్రక్రియ శుక్రవారం జరుగుతుండడంతో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు కూడా ముగుస్తుంది. ఇంకా దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తులను నేరుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి జి.సృజనా పేర్కొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి బనగానపల్లె

టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని అవుకు మెట్ట, అవుకుమెట్ట బిల్డింగులు ఏరియాలలో ప్రజాగళం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన 6 పథకాలను ఇంటింటికి ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించిందని విమర్శించారు. రాష్ట్రంలో ఆదాయం పెరగలేదని, ఉద్యోగాలు కల్పన జరగలేదని మండిపడ్డారు. మద్యం నిషేధం చేశాకే 2024 ఎన్నికల్లో ఓటు అడుగుతానని ప్రగల్బాలు పలికిన జగన్‌రెడ్డి ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ఓటు అడుగుతారని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో ఆర్‌టిసి చార్జీలు పెంచారని, కరెంట్ చార్జీలు ఏకంగా తొమ్మిది సార్లు వివిధ పేర్లు పెట్టి పెంచిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారని విమర్శించారు. వైసిపి పాలనలో ఎక్కువగా నష్టపోయింది బడుగు బలహీన వర్గాలేనని, వైసిపి నేతల వేధింపులతో ఎస్‌సిలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. చెల్లికి న్యాయం చేయలేని వారు, ఇక ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని ప్రశ్నించారు. సంపద సృష్టించే మార్గం చూపకుండా వినాశనాలే పరామవాదిగా పెట్టుకొని జగన్ రెడ్డి పాలన సాగించారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేసి ఈ అసమర్థ ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, పట్టణ ఉపసర్పంచి బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, వార్డు మెంబర్లు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, రజాక్, నాయకులు రాయలసీమ సలాం, ఎర్రబోలు పవన్ కుమార్ రెడ్డి, ఖాదర్ బాషా, సయ్యద్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్, ఈసారి ఎల్లయ్య, తమ్మడపల్లె తిమ్మయ్య, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల స్పందనే విజయానికి సంకేతం

-కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్

-పెద్ద మార్కెట్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

శంకం ఊది ప్రచారాన్ని ప్రారంభిస్తున్న టిజి.భరత్

కర్నూలు ప్రజల స్పందన తన విజయానికి సంకేతమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని పెద్ద మార్కెట్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్‌తో పాటు నేతలందరితో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జనసేన ఇంచార్జి అర్షద్, బిజెపి కన్వీనర్ సూర్యప్రకాష్, లోక్‌సత్తా పార్టీ నేత బ్రహ్మేశ్వర్ రెడ్డి, ఎంఆర్‌పిఎస్ నాయకుడు రెడ్డిపోగు భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రెవరెండ్ దేవ సహాయం, కల్కూర చంద్రశేఖర్‌తో కలిసి టిజి భరత్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అనంతరం మీడియాతో టిజి భరత్ మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించేందుకు ప్రజలు తరలిరావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఐదేళ్ల పాటు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. మంచి చేసే నాయకుడిని, ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలన్న తపన ప్రజల్లో ఉందని తెలిపారు. స్వచ్ఛందంగా తరలివచ్చిన జన సునామీని చూస్తుంటే భారీ విజయం తథ్యమని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. కర్నూల్లో పదేళ్లుగా తాము పవర్‌లో లేకపోయినా ప్రజా సేవలో ఉన్నామని తెలిపారు. ఈ ఐదేళ్ల పాలనలో ఏ వీధికి వెళ్లినా సమస్యలే ఉన్నాయని పేర్కొన్నారు. టిడిపి సూపర్ 6 పథకాలతో పాటు తన ఆరు గ్యారెంటీలను అమలు చేసి కర్నూలు ప్రజల కష్టాలు తీరుస్తానని భరత్ హామీ ఇచ్చారు. ఒక్క అవకాశం అంటూ 2019లో గెలిచిన వైసిపి ఐదేళ్ల కాలంలో అన్ని వర్గాలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అన్నీ గమనించిన ప్రజలు ఈ సారి తమ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ముస్లింలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బిజెపితో టిడిపి కలిసి ఉన్న ఐదేళ్ల కాలంలో రంజాన్ తోఫా, దుల్హన్ పథకం అందరికీ అందించినట్లు వివరించారు. ఈ ఐదేళ్లలో ముస్లింల కోసం ఈ సంక్షేమ పథకాలు ఎందుకు కొనసాగించలేదని ఆయన వైసిపిని ప్రశ్నించారు. కులం పేరుతో ఓట్లు అడిగే వైసిపి పక్కనపెట్టి.. ఎలా అభివృద్ధి చేస్తామో చెబుతూ ఓట్లు అడుగుతున్న మమ్మల్ని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. తాను గెలిచిన తర్వాత ఐదేళ్లలో కర్నూలు ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు.